నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 16
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# జగనన్నే రావాలి సంజీవన్నే కావాలి

## నినాదాలతో దద్దరిల్లిన కెఎంఆర్ కన్వెన్షన్ సెంటర్

**-కలసి ఉంటే విజయం తథ్యం అధిష్టానం నిర్ణయించిన వారే పార్టీ అభ్యర్థి**
**-సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి విజయం ఖాయం.**
**-నేదు మల్లి జనార్ధన్ రెడ్డి కుమారుడిగా నేను మీకు పరిచయం.**
**-నేదురు మల్లి కుటుంబం నమ్ముకున్న వారికి కచ్చితంగా సహాయపడుతుంది అన్నది ప్రజలందరికీ తెలుసు.**
**-నిన్న దొరవారిసత్రంలో జరిగిన వైసిపి నాయకుల సమావేశం నేడు నాయుడుపేటలో జరిగిన సమావేశం రెండు మా పార్టీవే.**
**-కుడి చేయి ఎడమ చేయి కలిసిన బలాలం తెలుగుదేశానికి దిమ్మతిరగాలి అదే మన లక్ష్యం.**
**-తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.**





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్యమేజర్ న్యూస్.** సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే మూడవ సారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని కెఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం నాడు సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవని, పార్టీని మరియు తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అభిమానించే ప్రతి ఒక్కరూ కోరుకునేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునేనని, అందువల్ల అందరూ కలిసికట్టుగా శ్రమించి రాబోయే ఎన్నికలలో అధిష్టానం నిర్ణయించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆత్మీయ సమావేశంలో ప్రసంగించిన వివిధ స్థాయి నాయకులు అందరూ పార్టీ గెలుపునే కోరుకుంటున్నారని, కనుక అభ్యర్థి నిర్ణయాన్ని అధిష్టానానికి వదిలేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి ఉన్నదని వదంతులను తాను నమ్మనని, వదంతులు సృష్టించి లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని కనుక వారికి అవకాశం ఇవ్వకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో ప్రసంగించిన వక్తలందరూ ముక్తకంఠంతో సౌమ్యుడు మృదుస్వభావి, మంచి వ్యక్తి అయినా కిలివేటి సంజీవయ్యకే సూళ్లూరుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గత రెండు పర్యాలలో జరిగిన ఎన్నికలలో కిలివేటి సంజీవయ్య రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించి, సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఒక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. గతంలో కిలివేటి సంజీవయ్య ద్వారా లబ్ధి పొందిన కొంతమంది స్వార్థపరులు నేడు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, కానీ అత్యధిక మంది కార్యకర్తలు కిలివేటి సంజీవయ్య నే తమ నాయకుడిగా కోరుకుంటున్నారని కనుక అధిష్టానం కూడా రాబోవు ఎన్నికలలో సూళ్లూరుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని కోరారు. నాటి నుండి నేటి వరకు మా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఏ ఒక్క చిన్న తప్పు చేయలేదని ఏ ఒక్క వ్యక్తి వద్ద ఏ విషయంలోనైనా

మిగతా 2లో

# అట్టహాసంగా కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ ప్రారంభం



.. హాజరైన పలువురు ప్రముఖులు



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్ దగ్గర నూతన కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంను శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా విశాఖ శారద పీఠాధిపతులు, జగద్గురు శంకరాచార్య శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామీజీ, మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లు

మిగతా 2లో

# చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం స్వీకరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షం లో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ వైసీపీ ఎమ్మెల్యే కాగా రానున్న ఎన్నికల్లో ఉదయగిరి వైసీపీ టికెట్ ఇచ్చే అవకాశం లేదన్న సంకేతాన్ని సి ఎం జగన్మోహన్ రెడ్డి ఇవ్వడం తదితర కారణాలతో మేకపాటి పార్టీ పట్ల విముఖతగా ఉండేవారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా లోని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు టిడిపి అభ్యర్థి కి ఓటు వేసారంటూ వైసీపీ నుండి సస్పెండ్ చేశారు. అప్పటి నుండి పార్టీకి దూరంగా ఉన్న మేకపాటి టీడీపీ కి దగ్గరయ్యారు. ఆయన కుటుంబ సభ్యులు వైసీపీ



లో కీలకంగా ఉన్నా వారితో చంద్రశేఖర్ రెడ్డి కి అంతర్గత కుటుంబ కలహాలున్నాయి. దాంతో ఆయన తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఇదే సందర్భంగా వైసీపీ నుండి సస్పెండ్ అయిన తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మన జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ, చేనేత సంఘం నాయకుడు బూదాటి రాధాకృష్ణయ్య కూడా

మిగతా 2లో

# అట్టహాసంగా కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ ప్రారంభం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర హాలో అతిపెద్ద వెడ్డింగ్ మేళాను ఏర్పాటు చేయటం శుభ పరిణామమన్నారు. షాపింగ్ మాల్ అధినేతలకు అభినందనలు తెలియజేశారుషాపింగ్ మాల్ అధినేతలు బయ్యావాసు, బయ్యా రవి తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే అతి పెద్ద వెడ్డింగ్ మాల్ మన నెల్లూరు లో ఏర్పాటు చేయడం తమకు చాలా సంతోషం గా ఉందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరికి అందుబాటు ధరల్లో అన్ని రకాల వెడ్డింగ్ కలెక్షన్స్ లభిస్తాయని తెలియజేసారు...పట్టు శారీస్, హై ఫ్యాన్సీ శారీస్, లెహంగాస్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, లేడీస్ వేర్ వందలాది వెరైటీలను అందుబాటులోకి తీసుకువచ్చామని సింహపురి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమను ఇంతగా ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి బయ్యా బ్రదర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యా రానా ప్రతాప్, రామ్ రాజ్ కాటన్ వ్యవస్థాపకులు కేఆర్ నాగరాజన్, బయ్యా ప్రసాద్ పాల్గొన్నారు.

# అమరజీవి కి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



నెల్లూరు క్రైమ్ లే మేజర్ న్యూస్:జిల్లా పోలీసు కార్యాలయం నందు అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూదృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే వ్యక్తి అని అన్నారు.ఇలాంటి దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.స్వాతంత్ర్యం అనంతరం ప్రత్యేక రాష్ట్రము సాధించాలి అనే కఠోర నిర్ణయం, ఆశయసాధన కొరకు 56 రోజులు నిరాకంటంగా దీక్ష చేసిన మహనీయుడు.తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి.దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది అని పేర్కొన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఏర్పడింది.పొట్టిశ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుంది.అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, డి.పి.ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సులు నడపడంలో వాకాడు డిపో ఆర్టీసీ అధికారుల వైఫల్యం

**తిరుపతి జిల్లా టిడిపి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు**

**జలీల్ అహ్మద్**

కోట మేజర్ న్యూస్ తుఫాన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు ,ప్రయాణికులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించడంలో వాకాడు ఆర్టీసీ డిపో అధికారులు వైఫల్యం చెందారని తిరుపతి జిల్లా టిడిపి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు జలీల్ అహ్మద్ ఆరోపించారు. ఇతర ప్రాంతాలలో ఉన్న ప్రయాణికులు స్వస్థలాలకు రావడానికి బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా కోట– సూళ్లూరుపేట మధ్య ఆర్టీసీ బస్సులుపునరుద్ధరించడంలో ..ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఆరు మండలాల ప్రజలు,ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ వాహనదారులు ప్రయాణికులను దోచుకుంటూ చేతివాటం ప్రదర్శించడం గమనార్హం.చెన్నై లాంటి మహానగరాలకు కోట ,వాకాడు నుండి వయా సూళ్లూరుపేట మీదుగా వందలాదిమంది ప్రయాణం సాగిస్తుంటారు. తుఫాన్ తీరంతాటి పది రోజులు కావస్తున్నా ఇటు అధికారులు కానీ ప్రభుత్వం కానీ ప్రజల ఇబ్బందులను గుర్తించకుండా కోట -సూళ్లూరుపేట మధ్య ఆర్టీసీ



బస్సులను నడపకపోవడం ప్రజలను ,ప్రయాణికులను ఇబ్బంది పెట్టడమే అన్నారు. ఆర్టీసీ అధికారులు వెంటనే కోట వాకాడు మీదుగా సూళ్లూరుపేటకు బస్సులను పునరుద్ధరించాలని లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో వాకాడు ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని జలీల్ అహ్మద్ హెచ్చరించారు.

# బ్రహ్మదేవి అయ్యప్పలు శబరిమలకు పయనం



ముత్తుకూరు డిసెంబర్ 15 (మేజర్ న్యూస్) శబరిమలకు బ్రహ్మ దేవం నుండి అయ్యప్ప భక్తులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. 41 రోజులు దీక్షను పూర్తి చేసుకుని ఇరుముడు లు ధరించి మహోత్సవంగా నిర్వహించారు. బ్రహ్మదేవంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కామాక్షి కైలాస నాదేశ్వర ఆలయంలో ఇరుముడులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు స్నేహితులు బంధుమిత్రులతో శరణాలు చెప్పుకుంటూ ఇరుముళ్లను ధరించారు. అనంతరం ఇరుములతో ఊరి పొలిమేర వరకు మంగళ వాయిద్యాలతో శరణాలు చెప్పుకుంటూ దేవతమూర్తులను సందర్శించుకుంటూ ప్రతి ఆలయం వద్ద కొబ్బరికాయలు నైవేద్యంగా సమర్పించుకొని బయలుదేరి వెళ్లారు.

## మా నాయకుడి మాట గీత దాటను మీరు కోరుకున్న అభ్యర్థి ఎమ్మెల్యే రామ్ కుమార్ రెడ్డి





డబ్బు ఆశించకుండా నిజాయితీగా ఉన్న వ్యక్తి సంజీవయ్య అని ఎక్కడైనా తప్పు చేసి ఉంటే బహిర్గతంగా నిరూపించాలని పలువురు డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలపై అసమ్మతి వర్గాలు ఉండటం సహజమేనని వారు అన్నారు. నియోజకవర్గంలో ప్రతి నాయకుడిని ప్రతి వ్యక్తిని పేరుతో పలకరించే పరిచయం ఉన్న వ్యక్తి జగనన్న సూచనలతో ప్రతి గడపలు తాకిన వ్యక్తి సంజీవయ్య అని ఆయనకి కాకుండా ముక్కు మొహం తెలియని అణాముఖుడికి టికెట్టు ఎలా ఇస్తారని అసమ్మతి నాయకులు ప్రచారం చేయటం మంచిది కాదని వారు హెచ్చరించారు. అనంతరం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో కొంతమంది నాయకులు అసమ్మతితో ఉండటం నిజమేనని రాబోవు కొద్ది రోజులలో అందరితో మమేకమై కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటే మాకు శిరోధాయమని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట నియోజకవర్గం 6 మండలాల నాయకులు కార్యకర్తలు జడ్పీటీసీలు. మండల కన్వీనర్లు. ఎంపీటీసీలు. నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్. ఎంపీపీలు. మరియు పార్టీ అభిమానులతో సభా ప్రాంగణం పోటెత్తింది.

## చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా ఎమ్మెల్యే మేకపాటి

చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, ఉదయగిరి, తాడికొండ, మంత్రాలయం, కోవూరు నియోజకవర్గాల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెనాలి శ్రావణ్ కుమార్, బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే మన జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ లో చేరగా తాజాగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ లో చేరగా త్వరలో వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి కూడా టిడిపి లో చేరానున్నారు. ఈ పరిణామాలు జిల్లాలో రానున్న ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపగలడని, వైసీపీ కి నష్టం కలిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## టిడిపి ప్రచార కార్యకర్త వైసీపీలో చేరిక .



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం 19వ వార్డులో గడపకు గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవార్డు నాయకులతో కలిసి నిర్వహిస్తుండగా అవార్డులో 19వ వార్డు టిడిపి ప్రచార కార్యకర్త కాలేశాను వైసిపి లో చేరారు ఎమ్మెల్యే రామిరెడ్డి కాలేషా కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాలేషా మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుండి టిడిపి పార్టీ కి సేవలు అందిస్తూ ఉన్నానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేట్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కు ఆకర్షించులై, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరాను అని తెలిపారు. అలాగే 16 వ వార్డులో మరో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా వైసిపి లో చేరారు. మరి కొంతమంది మహిళలు వైసీపీలో చేరనున్నట్లు సమాచారం.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో బాలకృష్ణ రెడ్డి నగర్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ తెలుగుజాతికి వన్నెతెచ్చిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్వస్థలం కావడం మనకి ఎంతో గర్వకారణం అని ఆయన చేసిన త్యాగాలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారత రత్న ఇవ్వాలి.

**-మాలకొండారెడ్డి.**



**కావలి మేజర్ న్యూస్:**అలుపెరగని సంఘ సేవకుడు , ఆదర్శ గాంధేయవాది అమరజీవి పొట్టి శ్రీరాములు కు భారత రత్న అందచేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కొమిటీ సభ్యులు మాలకొండారెడ్డి కోరారు . అమరజీవి భాష ప్రయోక్త రాష్ట్రాల నిర్మాణానికి అంకురార్పణ చేసిన మహనీయుడు , పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారణ దీక్ష చేపట్టి అసువులు బాసిన త్యాగ శీలి అని పేర్కొన్నారు . అమరజీవి 1942 లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించారని తెలిపారు. దేశం లో తెలుగు వారికి ప్రత్యక రాష్ట్రం కోసం త్యాగం చేసిన ధన్య జీవి పొట్టి శ్రీరాములు కు పార్లమెంటు సభ్యులందరూ కృషి చేసి భారతరత్న ఇప్పించాలని కోరారు .

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**భాజపా నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు**

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం లోని కిస్తీ పురం మరియు బుక్కాపురం గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ (ఇంచార్జ్) కదిరి వెంకట రంగారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల వారికి వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దేశంలోనూ భారత కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టినటువంటి ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు వృత్తి వ్యాపారాలు నెలకొల్పుటకు విశ్వకర్మ యోజన ద్వారా దేశ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించారు అన్నారు.అలాగే రైతులకు సబ్సిడీ పై ట్రాక్టర్లు, ఎఫ్ పి ఓ గ్రూపుల ద్వారా రైతులకు అవసరమైనటువంటి పనిముట్లు అలాగే పలు రకాల సంస్థలు నెలకొల్పుటకు చేయూతనందిస్తుందని, పంటల బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పెట్టుబడి సహాయం అందిస్తున్నారు. అలాగే కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో భారత్ లాంటి అతిపెద్ద జనాభా కలిగిన దేశంలో ప్రజలు కరోనా బారిన పడకుండా అనేక చర్యలు తీసుకొని భారత దేశ ప్రజలను ఆ మహమ్మారి నుంచి కాపాడారు. అలాగే పేదలను ఆదుకునేందుకు గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలందరికీ అందించారన్నారు అలాగే ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకంగా జీవన ఉపాధి కొరకు ట్రాక్టర్లు, కార్లు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వా అనుసంధానంతో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రాయితీపై చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు చేయూతనందిస్తుంది అని అన్నారు. దేశంలోని మహిళలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ లు, సిలిండర్, గ్యాస్ స్టవ్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు సిలిండర్లో స్టవ్ లు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తుంది అని తెలిపారు. అందులో భాగంగా ఈ పంచాయతీ పరిధిలోని కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు స్థానిక తహసీల్దార్ రవీంద్రబాబు , వైద్యాధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు మేకలు పొట్టేలు తదితర సంక్షేమ కార్యక్రమాలు రాయితీపై ఏర్పాటుకు కృషి చేస్తుందని అన్నారు. పాడి పరిశ్రమ ద్వారా ముఖ్యంగా ఆవులు బర్రెలు తదితర సంక్షేమ కార్యక్రమాలు రాయితీపై జీవన ఉపాధి కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా దేశంలోని ప్రజలందరికీ ఇంటింటికి కొలాయి అందించే విధంగా ఏర్పాటు చేశారన్నారు. అలాగే పట్టణాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామీణ సభకు యోజన ద్వారా గ్రామాలకు రహదారులు నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం, సూపర్ ఫాస్ట్ ట్రైన్లు, పట్టణాలు అభివృద్ధికి పలు పథకాలు అందించి మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇవే కాకుండా ఇంకా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి అన్ని ప్రాంతాల వారికి ఉపయోగపడే విధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నటువంటి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూసే విధంగా తీర్చిదిద్దుతున్నటువంటి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. అందువలన నియోజకవర్గంలో ప్రజలందరూ భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో 2024లో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో రాష్ట్రంలోనూ బిజెపి ను అధికారంలోకి తీసుకురావడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఏకమై సైనికుల్లా కష్టపడి ఉదయగిరి కోటపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వెయ్యాలన్నారు. అందుకు బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ బాబు ఎమ్మార్వో చొప్పా రవీంద్రబాబు కామేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యుడు లెక్కములేని రాజేష్ నాయుడు వింజమూరు మండల కన్వీనర్ దేగ మధు యాదవ్ ప్రధాన కార్యదర్శి మెంటా రమేష్ భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ పంచాయతీ అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు శ్రీ పొట్టి శ్రీరాములు ు కొండ్రెడ్డి రంగారెడ్డి



**ఎంపీ ఆదాల ఆదేశాలతో జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహణ**

**శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు అర్పించిన కొండ్రెడ్డి రంగారెడ్డి**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం అమరులైన శ్రీ పొట్టి శ్రీరాములు నాటి-నేటితరాలకు ఆదర్శప్రాయులని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతిని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగఫలితమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిందని, నాటి-నేటి తరాలకు శ్రీ పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయలుగా స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొండ్రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శివ సునీల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబీనా, పాలకీర్తి రవికుమార్, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు, కొండేటి శివారెడ్డి, షేక్ మహమ్మద్ వలి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహామహుడు, త్యాగశీలి, స్వాతంత్ర్యసమరయోధుడు పొట్టి శ్రీరాములు అని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. అమరజీవి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంవిఐ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి రాములు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన పొట్టిశ్రీరాములు గాంధీజీతోకలిసి స్వాతంత్ర్యసమరంలో పోరాడారని, అనేకమార్లు జైళ్ళకెళ్ళారని, హరిజనులను దేవాలయాల్లో ప్రవేశానికై 23రోజులు పాటు ఆయన దీక్షలు చేశారని, ప్రవేశం కల్పించారని ఎంవిఐ తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులను చిన్నచూపుచూస్తున్నారని, భాషాప్రతిపదికన ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా విభజించాలని ఉద్యమాలు చేసిన పొట్టి శ్రీరాములు చివరకు ఆమరణనిరాహారదీక్ష చేపట్టి 56రోజులు కొనసాగించి ప్రాణాలు కోల్పోగా ఆందోళనలు చెలరేగడంతో ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ కర్నూలు రాజధానిగా ప్రత్యేక రాష్ట్ర ప్రకటనచేశారని, శ్రీరాములు ప్రాణత్యాగంతో మన రాష్ట్రం ఏర్పడిందని, ఆయన ప్రాణత్యాగాన్ని అందరూ గుర్తుంచుకోవాలని, ఆయనను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాములు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనకారులు, వాహనచోదకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసిలిలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం వాసిలిలో శుక్రవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సచివాలయ స్థాయి వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఎవరెవరు లబ్దిపొందారు, ఇంకా ఎవరైనా అర్హులున్నారా అని వారు తెలుసుకున్నారు. తొలుత ప్రధానమంత్రి సందేశాన్ని మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు చదివి విన్పించారు. అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఆయుష్మాన్‌భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఉజ్వలయోజన పథకం ద్వారా 6మందికి వంటగ్యాస్‌కనెక్షన్లు ఈసందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమ లక్ష్యం గురించి ఎండివో ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. పలువర్గాల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ నయోమి, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఇ.సి జానకి, మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దేవానంద్, పంచాయతీ కార్యదర్శి పర్విన్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు ఇచ్చినమాట నిలుపుకోని ముఖ్యమంత్రి





### -మహిళలను రోడ్డెక్కించిన ఘనుడు

### -కొనసాగుతున్న సమ్మె, నల్లచీరలతో నిరసన

### -టిడిపినేతల, ఎల్‌ఐసి నాయకుల సంఘీభావం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీలకు ఇచ్చిన మాటనిలుపుకోలేని ముఖ్యమంత్రి ఆ మహిళలను రోడ్డెక్కించిన ఘనుడని తెలుగుదేశం, సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్, ఎల్‌ఐసి ఉద్యోగులసంఘ నేతలు తీవ్రస్థాయిలో ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం మంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు శుక్రవారానికి 4వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా నల్లచీరలు ధరించి పాల్గొని నిరసన వినూత్నంగా తెలిపారు.ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి,జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు,సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్యామ్‌ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటతప్పారని, మడమతిప్పారని, మహిళలన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా వారిని రోడ్డెక్కించారని తీవ్రంగా విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదింజేస్తామని టిడిపి నేతలు చంద్రారెడ్డి, శైలజారెడ్డిలు పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా వారికి కనీసవేతనాలివ్వాలని పదేపదే వారు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మె, ఇతర ఉద్యమాలకు తాము సంపూర్ణమద్దతిస్తామని తెలుగుదేశం నేతలు తుమ్మలచంద్రారెడ్డి,పులిమి శైలజారెడ్డిలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోరీషబ్బీర్, తోడేటి పెంచలయ్య, తాటిపర్తిపెంచలయ్య, చెరుకూరు తిరుపతినాయుడు, దాసరిమధుసూధనరావు, కాపా వెంకటసుబ్బయ్య, మాదాల పెద మస్తాన్‌నాయుడు, బేకరి మస్తాన్, ఖాదర్‌మస్తాన్, మెంటా సురేష్‌బాబు, డి.ప్రవీణ్, రాచూరు రమణయ్య, పాలేటి శేషారెడ్డి, రమణారెడ్డి, ఎల్‌ఐసి ఉద్యోగులసంఘ కోశాధికారి టి.రమేష్,నాయకులు తేజ, నందగోపాల్ ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుప్రజలకు చిరస్మరణీయుడు అమరజీవి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుభాషా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి అందరిమదిలో అమరజీవిగా నిలిచారని, తెలుగుప్రజలకు ఆయన చిరస్మరణీయుడని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అమరజీవి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వెంకటరమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనకై పొట్టిశ్రీరాములు 56రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అసువులు బాసారని, ఆయన జ్ఞప్తిగా ప్రతిఏటా నవంబర్1వతేదీన జయంతినాడు ఆంధ్రరాష్ట్రావతరణ దినోత్సవం, డిసెంబర్15న వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు. తెలుగుభాషాప్రయుక్త రాష్ట్రం పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగంతో ఏర్పడిందని, ఆయనను అందరూ స్మరించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్, విఆర్వో సోమా విజయలక్ష్మి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం శోచనీయం -తుమ్మల



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు తగు హామీలిచ్చి మభ్యపెట్టారని, తీరా అధికారంలోకి వచ్చాక వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి విమర్శించారు. ఆత్మకూరులో అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా ఆయన పాల్గొని ప్రసంగించారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల వేతనాలను 10వేలకు పెంచగా ఈ ప్రభుత్వం కేవలం 1000రూపాయలు పెంచి నాలుగున్నరేళ్ళుగా వారి న్యాయమైన కోర్కెలను విస్మరించి వారి ఉద్యమాలనే అణగదొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రానున్న తమ ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు ఆమోదిస్తుందని, ఆమేరకు తమ పార్టీ అధినేతలు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌బాబులు హామీ ఇచ్చారని, తమవంతుగా తమ పార్టీ నేతలద్వారా యత్నిస్తామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. అంగన్‌వాడీల ఉద్యమానికి తాము సంపూర్ణమద్దతిస్తామని ఆయన ప్రకటించారు. మహిళలన్న విచక్షణ కూడా లేకుండా బొబ్బిలి అసభ్యకరంగా మాట్లాడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన మహిళలను అవమానించేలా వ్యాఖ్యానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## ఏరుదాటి తెప్పతగలేస్తున్న జగన్ -పులిమి శైలజారెడ్డి



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల పట్ల ఏరుదాటితెప్పతగలేసిన చందంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి తీవ్రంగా విమర్శించారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా పాల్గొన్న శైలజారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులకు ఎన్నికలముందు అనేక వాగ్దానాలు చేశారని, తీరా అధికారంలోకి వచ్చాక నాలుగున్నరేళ్ళుగా అమలుచేయకుండా వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. కనీసం అంగన్‌వాడీలు మహిళలన్న కనికరం కూడా లేకుండా వారి న్యాయమైన కోర్కెలను పట్టించుకోలేదని, మాటతప్పడం, మడమతిప్పడం ముఖ్యమంత్రి సహజనైజమని ఆమె విమర్శించారు. తమకు కనీసవేతనాలు ఇవ్వాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు రోడ్డెక్కి కోరుతున్నా ఏమాత్రం సిఎంకు చీమకుట్టినట్లుగా కూడా లేదని , పైగా వారి ఉద్యమాన్ని అణచివేసేయత్నంలో ఉండడం దుర్మార్గమని ఆమె ధ్వజమెత్తారు. గతంలో తమ ప్రభుత్వమే అంగన్‌వాడీలకు వేతనాలు పెంచిందని, రాబోయే తమ ప్రభుత్వం మళ్ళీ వారి న్యాయమైన కోర్కెలకు ఆమోదం తెలుపనుందని శైలజారెడ్డి పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలను నిర్లక్ష్యంచేస్తే మూల్యం తప్పదు -ఎల్ఐసినేత ప్రభాకర్



అంగన్‌వాడీలు న్యాయమైన కోర్కెల సాధనకోసం శాంతియుతంగా సమ్మెచేస్తుండగా వారి సమస్యలు పట్టించుకొనకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకులకు తగు మూల్యం తప్పదని ఆత్మకూరు ఎల్ఐసి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్యామ్‌ప్రభాకర్ పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ హక్కుల పరిరక్షణకోసం, న్యాయమైన కోర్కెల సాధనకు ఉద్యమాలే శరణ్యమని, వారు శాంతియుతంగా చేసే ఉద్యమాలను అణగదొక్కే యత్నం చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులో అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా ఆయన పాల్గొని వారి ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి -చౌదరి



అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల కనీసవేతనాలివ్వాలన్న తదితర న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఉద్యోగవర్గాలపై కక్ష సాధింపుధోరణి అవలంబిస్తుందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలమాట నిలుపుకోలేని సిఎం వైఖరి ద్వంద్వనైజాన్ని వెల్లడిచేస్తుందని ఆయన విమర్శించారు. నాలుగురోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొనకపోవడం దురదృష్టకరమన్నారు. అంగన్‌వాడీల సమ్మెలకు తాము సంపూర్ణమద్దతిస్తామని చౌదరి వెల్లడించారు.

## కానిస్టేబుల్ నీ పరామర్శించిన ఎమ్మెల్యే ప్రసన్న



**విడవలూరు మేజర్ న్యూస్.**దాడిలో గాయపడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ కే శ్రీనివాసులను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించారు. ఈనెల 8వ తేదీ విడవలూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కే. శ్రీనివాసులు అనే కానిస్టేబుల్ పై దొంగ విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ శ్రీనివాసులను వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ తన తండ్రి స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ట్రస్ట్ ద్వారా కానిస్టేబుల్ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈయన వెంట డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు వెంకటేశ్వర్లు విడవలూరు ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

## శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో పరిరక్షించాలి-సీ.ఐ సుబ్రహ్మణ్యం



**రాపూరుమేజర్ న్యూస్:–** పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేస్తామని రాపూరు సీఐ మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు.జిల్లా ఎస్పీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రాపూరు పట్టణంలో సర్కిల్ పరిధిలో రాపూరు,కండలేరు,సైదాపురం,కలువాయి ఎస్సైలు సిబ్బంది తో కలిసి కవాతు నిర్వహించారు.అనంతరం సీఐ మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో పరిరక్షిస్తామన్నారు.ప్రజలు తమ ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామ న్నారు.సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై సేవలు అందిస్తామన్నారు.ప్రజలు ఎవ్వరు పోలీస్ స్టేషన్ కు వచ్చేందుకు భయపడకుండా నిర్భయంగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో రాపూరు,కలువాయి,సైదాపురం ఎస్సైలు మాల్యాద్రి,అయ్యప్ప,వాసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ను కలిసిన మాజీ ఏఎంసీ చైర్మన్లు చంద్ర, మన్నేటి

**వరికుంటపాడు మేజర్ న్యూస్:–** ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు చంద్రా మధుసూదన్ రావు, మన్నేటి వెంకటరెడ్డి లు శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు, ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి రాజకీయాల గురించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత మండల అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, ఐ టి డి పి నాయకులు ఆరికొండ వెంకటరత్నం, తదితర నాయకులు చంద్రబాబు నాయుడు కు పుష్పగుచ్చం అందజేశారు.

# రూ.49.20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన-సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 43వ డివిజన్ డైకస్‌రోడ్డు మటన్ మార్కెట్ నుంచి కోటమిట్ట షాదీమంజిల్ వరకు రూ.49.20 లక్షలతో నిర్మిస్తున్న సి.సి. రోడ్డుకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్‌లో ప్రధాన రోడ్లన్నీ పూర్తి చేసుకున్నామని, జనవరి నెలలో స్థానికంగా వేస్తున్న రోడ్డు, ములుమూడి బస్టాండు వద్ద వేస్తున్న కనెక్టివిటీ రోడ్డు పనులు అన్నీ పూర్తి అవుతాయన్నారు. నగర నియోజకవర్గంలోని అన్నీ డివిజన్‌లలో పెండింగ్ లో వున్న పనులన్నీ పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, జంగమ కార్పొరేషన్ చైర్మన్ వావిలేటి ప్రసన్న,కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్



## ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నిర్వహణ

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 17వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని గుండ్లపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిఆదేశాలతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిసూచనల మేరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి క్షుణ్ణంగా నాయకులు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే నినాదాన్ని గుండ్లపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు స్థానిక నాయకులు వివరించారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సర్వేపల్లి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, గతంలో రూరల్ ఇంచార్జీగా వ్యవహరించినప్పుడు గుండ్లపాలెం గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని, అదేవిధంగా నేడు పార్లమెంట్ సభ్యులుగా రూరల్ ఇంచార్జిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి గుండ్లపాలెం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, పాముల రమణయ్యలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు మల్లిగౌడ్, సుధాకర్, చంద్రయ్య, ప్రసాద్, గోపి, హరి, వెంకట రమణయ్య స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రాణాపాయంలో ఉన్నవారిని ఆదుకున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి.



**నెల్లూరు మేజర్ న్యూస్:** హైవే మీద జరిగిన కార్, లారీ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడిన వారిని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాపాడారు.

ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గూడూరు వైపు వెళ్తున్న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి సరిగ్గా వెంకటాచలం అక్షర స్కూల్ సమీపంలో అమెరికాకు చెందిన డాక్టర్ల బృందానికి, చెందిన ఇన్నోవా కారు లారీని ఢీకొని తీవ్ర ప్రమాదానికి గురైంది.దీంతో కారులో ప్రయాణిస్తున్న డాక్టర్లు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి,హుటాహుటిన కారు వద్దకు వెళ్లి గాయపడిన క్షతగాత్రులను బయటకు తీసి కాపాడారు.వెంటనే వారిని 108, అంబులెన్స్ వాహనంలో హాస్పిటల్ తరలించి, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మానవత్వంతో ప్రమాదానికి గురైన వారిని కాపాడిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని స్థానిక ప్రజలు అభినందించారు.

# జైహో 2వ జాతీయ సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరించిన కలిగిరి తహశీల్దార్

**మేజర్ న్యూస్. కలిగిరి** నెల్లూరు జిల్లా కలిగిరి మండలం జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో కలిగిరి తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ శ్రీరామ కృష్ణ చేతుల మీదుగా శుక్రవారం ఛలో నెల్లూరు – జైహో 2వ జాతీయ సమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు పట్టణ సమీపంలో పెన్నానది తీరాన పల్లిపాడు గ్రామంలో 102 సం.ల క్రితం మహాత్మా గాంధీ స్వహస్తాలతో ప్రారంభమైన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అష్ఫాక్ – బిస్మిల్ల అమరత్వ దినమైన 2023 డిసెంబర్ 19 (మంగళవారం) న దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న ప్రతినిధులతో జైహో 2వ జాతీయ సమ్మేళనం జరుగుతుందని, జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకూ, మతోన్మాదాల్ని నిర్మూలించేందుకూ జాతీయస్థాయిలో నిర్మాణమౌతున్న మహోద్యమం ఈ జైహో అని తెలిపారు. జైహో 2వ జాతీయ సమ్మేళనం కార్యక్రమానికి కలిగిరి



మండలంలోని ప్రజానీకం రావాలని కోరారు. అనంతరం మండల కేంద్ర పరిసర ప్రాంతాల్లో జైహో పోస్టర్లు అతికించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఖదిజ్ఞాసి కార్తికేయ పోలవరపు, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి శ్యాంసుందర్, ఖదిజ్ఞాసి నాగరాజు, జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు అస్వస్థత

వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా రెండు రోజులుగా సుమారు 30 మంది విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అస్వస్థతకు గురైన విద్యార్థులను సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు హాస్పిటల్ వైద్యాధికారిని శ్వేత విద్యార్థులకు వైద్యాన్ని అందించారు. విద్యార్థుల్లో అధికంగా కడుపునొప్పి, వాంతులు ,విరోచనాలు ఉన్నాయని తెలిపారూ. అనంతరం ఆమె మాట్లాడుతూ హాస్టల్లో ఆహారం కానీ కలుషితమైన నీటిని తాగడం వల్ల గాని ఇలా జరిగిందని ఆమె అన్నారు ప్రతి ఒక్కరూ వేడిగా ఉండే ఆహారం తీసుకోవడం అదేవిధంగా కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆమె తెలిపారు

# రాయితీపై వరి వంగడాలను సద్వినియోగం చేసుకోండి.



**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాన్ కారణంగా వరి పంట దెబ్బతిన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే 80% రాయితీతో వరి వంగడాలను ఇవ్వడం జరుగుతుందన్నారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య కోరారు మండలంలోని వరిని గ్రామంలో ఉన్న ఆర్బికే నందు శుక్రవారం రైతులకు వరి వంగడాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 కేజీల బస్తాలు 80% రాయితీతో రైతులకు అందజేస్తున్నవని తెలిపారు కే ఎన్ ఎం 16 38 అనే రకానికి చెందిన ఓరి వంగడాలను అర్హులైన రైతులందరికీ రాయితీపై ఇవ్వడం వల్ల తిరిగి వారు నారుమలను సిద్ధం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు రైతులు అవకాశాన్ని సభ్యులు చేసుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ కారణంగా పంట దెబ్బతిన్న రైతులను గుర్తించి వారికి రాయితీపై విత్తనాలు నంది చేయటం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు రావెళ్ల మల్లికార్జున బెల్లంకొండ సుప్రజ ఎంపీటీసీ భక్తవత్సలయ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి పూజిత మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు

## 80 శాతం సబ్సిడీ తో వరి విత్తనాలు పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం లో ఇటీవల సంబవించిన తుఫాన్, వరదలు కారణంగా నష్ట పోయిన రైతులకు 80 శాతం సబ్సిడీ తో వరి విత్తనాలు పంపిణి చేస్తన్నట్లు మండల అగ్రికల్చర్ అధికారిణి దీపతెలిపారు.మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేస్తన్నమ్మన్నారు.నష్ట పోయిన రైతులు ఆధార్ కార్డు తో సంప్రదించలన్నారు గ్రామ వ్యవసాయ సహాయకులు పరిశీలించి విత్తనాలు పంపిణీ చేస్తారన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు సుజయ్ బాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను త్యాగం చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు సుజయ్ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామి రెడ్డి , జిల్లా కార్యదర్శి అలియా, నగర ప్రధాన కార్యదర్శి కంతర్ , నగర కార్యదర్శి జీవన్ , డివిజన్ ఇంచార్జిలో పవన్ అజయ్ అలేఖ్య వివిధ డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అంగన్వాడి కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలి



**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలని శుక్రవారం వింజమూరులో ర్యాలీ మానవహారం నిర్వహించారు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలంటూ నినాదాలు చేస్తూ మానవహారం ఏర్పాటు చేశారు దాంతో బంగ్లా సెంటర్లో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది ఐ సి డి ఎస్ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సిఐటియు యుటిఎఫ్ నాయకులు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు తమ ప్రభుత్వం రాగానే వారి న్యాయమైన కోరికలను తీరుస్తామని ప్రగల్బాలు పలికి పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చ లేదంటూ ఆయన తెలిపారు కనీస వేతనం 26,000 ఇవ్వడంతోపాటు గ్రాట్యూటీ పింఛన్ సౌకర్యాలు కల్పించాలన్నారు అంగన్వాడీల ఆందోళనతో అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి అని తెలిపారు దాంతో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు అందే పోషకాహారం నిలిచిపోయిందన్నారు ఇప్పటికైనా వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలన్నారు గతంలో జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని సహాయకులకు పదోన్నతి ఎలాంటి నిబంధనలు లేకుండా చూస్తామని తెలిపారు అన్నారు 48 సంవత్సరాలుగా సేవలందిస్తున్న వారికి కనీస ఉద్యోగ భద్రత కూడా లేదన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా వారికి అందడం లేదని రకరకాల యాపులతో వారి పని భారం పెరిగిందన్నారు సెంట్రల్ ను బలోపేతం చేయడానికి సరిపోయే నిధులు కేటాయించకుండా లబ్ధిదారులకు నాశరకం సరుకులు సరఫరా చేస్తున్నారని తెలిపారు కొత్తగా గర్భవతులకు బాలింతలకు ఫేస్ యాప్ తీసుకురావడం జరిగిందని ఫోనులో పనిచేయకపోయినా నెట్టు లేకపోయినా యాప్ లో అమలు చేయాలని అంగన్వాడీ అధికారులు కార్యకర్తలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు అలాగే సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎంపీడీవో ఎంపీడీవో ఎంఆర్ఓ రాజకీయ ప్రతినిధులు కేంద్రాలకు విచ్చేసి వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడం లేదని తెలిపారు కావున ఇప్పటికైనా నువ్వు ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సీతాదేవి మమత శారద శ్రీదేవి పావని కలిగిరి కొండాపురం వింజమూరు మండలాల కార్యకర్తలు మంజుల మమత వసుంధర యుటిఎఫ్ నాయకులు రేవులూరి వెంకటేశ్వర్ రెడ్డి వీరాంజనేయులు ఉన్నారు

## అభాగ్యులకు ప్రవాస భారతీయుడి సాయం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంకదిరినాయుడు పల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన పెరాలసిస్ తో బాధపడుతున్న హుస్సేన్ భాషకు ముప్పై అయిదు వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ దంపతులు పోలంరెడ్డి చిన్నారెడ్డి,నారాయణమ్మ దంపతులకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.పడమటి నాయుడు పల్లికి చెందిన సహాయ ఫౌండేషన్ సభ్యులు కూడా చిన్నారెడ్డి దంపతులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బంకా శ్రీధర్ రెడ్డి,బాలకొండా రెడ్డి, ఇస్మాయిల్, విజయ భాస్కర్ రెడ్డి,రాజేంద్ర కుమార్, మునాఫ్,విద్యాధర్ మహబూబ్ బాషా, వెంకటేశ్వర్లు, ముజ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రొత్త బస్సులు రాగానే అన్నీ రూట్లకు బస్సులు.

### డిపో మేనేజర్ శ్రీనివాసులు.



కావలి మేజర్ న్యూస్: కావలి డిపో కిత్వరలో క్రొత్త బస్సులు రానున్నాయని, ప్రయాణికులు కోరుకున్న గ్రామాలకు బస్సులు నడుపుతామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. క్రాకుటూరు గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి తమ గ్రామానికి,కావలికి చెందిన అఖిల్ పెంచలకోనకు నూతన సర్వీస్ లను నడపాలని, అల్లూరుకు చెందిన గోవిందరావు, ఆత్మకూరుకు చెందిన రామిరెడ్డి తమ గ్రామాల బస్సు సమయాలను సవరించాలని, తుమ్మలపెంటకు చెందిన షేక్ నవీసాహెబ్, వైకుంఠపురంకు చెందిన వరప్రసాద్ తాము నివాసముంటున్న ప్రాంతం వరకు బస్సును పంపాలని కోరగా వారి విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు చెప్పడతామని డియం తెలిపారు. తాళ్లపాలెంకు చెందిన సుమంత్ తమ గ్రామం మీదుగా బస్సును పునరుద్ధరించమని కోరగా, రోడ్డు సరిగా లేనందున బస్సును వేరే మార్గంలో నడుపుతున్నామని, రోడ్డు వేసిన పిదప బస్సును పంపుతామని డిపో మేనేజర్ తెలిపారు. తమ డయల్ యువర్ డియం కార్యక్రమానికి స్పందించిన ప్రయాణికులు, ప్రజలకు డియం రాపూరు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగమూర్తి..

### తాసిల్దార్ నాగరాజు..



**సంగం.మేజర్ న్యూస్.** అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగమూర్తి, ఆయన అడుగుజాడల్లో మన మందరం నడవాలని మండల తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో, అమరజీ పొట్టి శ్రీరాములు వర్ధంతి నాడు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ 1901 వ సంవత్సరం మార్చి 16న నెల్లూరులో పొట్టి శ్రీరాములు జన్మించారని, చిన్ననాటి నుండే దేశభక్తిని గుండెలలో నింపుకున్న వ్యక్తి అని,తెలిపారు. నెల్లూరులో మహాత్మా గాంధీ గారి సత్యాగ్రహ విధానంలో 29 రోజులు నిరాహార దీక్ష చేసి హరి జనులకు ఆలయ ప్రవేశం కల్పించాలని తెలియజేశారు. అలాగే ఆర్యవైశ్య నాయకుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు,ఉద్యోగులు, ఆర్యవైశ్య నాయకులు,గునుపూడి గిరిబాబు, యామాల మల్లికార్జున రావు, గునుపూడి, రాజశేఖర్, గుప్తా,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు.

**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శుక్రవారం పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ట్రస్టు సభ్యులు.ఈ వైద్య శిబిరంలో నెల్లూరు ప్రముఖ హాస్పిటల్స్ అయినా ఏ నెల్ హాస్పిటల్ కావలి ప్రముఖ వైద్యశాలు డాక్టర్ ప్రభాకర్ నాయుడు ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ ప్రారంభించారు.అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ అన్నారు. కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రజలకు అవసరమైన వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్



సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, గుర్రం వెంకటేశ్వర్లు, పీట్ల ప్రతీష్, తదితరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి

### ప్రవాస భారతీయుడు రామిరెడ్డి

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ప్రవాస భారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో స్థిరపడడానికి పదవ తరగతి తొలిమెట్టు అనీ, పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలనీ,మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పైచదువులు చదవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రమణయ్య,ఉపాధ్యాయులు పెంచలరావు,అశోక్,చైతన్య,మల్లికార్జున,రాజేంద్ర కుమార్,ఇస్మాయిల్,విజయభాస్కర్ రెడ్డి,గ్రామస్తులు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంగనవాడీల నిరసన



**కోట మేజర్ న్యూస్** తమ డిమాండ్ల సాధనకు అంగనవాడి కార్యకర్తలు సహాయకులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగవ రోజు కొనసాగుతోంది. కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు మోకాళ్ళ మీద నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తామనీ ఎన్నికల హామీలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సహాయకుల పదోన్నతి వయసు 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. పిఎఫ్ తో పాటు ఉద్యోగ విరమణ సదుపాయాలు కల్పించాలన్నారు. సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ ,ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.కార్యక్రమంలో తిరుపతి జిల్లా అంగన్వాడి అసోసియేషన్ అధ్యక్షులు పద్మజా లీల విజయమ్మ కోట ,వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ,సహాయకులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటుపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం ప్రశ్నించారు. 'పరిశ్రమలు' రాష్ట్ర అంశం అయినప్పటికీ పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలకు కేంద్రం ఎలా సహాయం అందిస్తోంది.,?, 2019 నుండి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అనుబంధంగా కేంద్రం తీసుకున్న చర్యల వివరాలు తెలియజేయాలని కోరారు. రాష్ట్రాల్లో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పరిశ్రమలు మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డి.పి.ఐ.ఐ.టి) ద్వారా ఏవైనా పథకాలు అమలు చేస్తుందా,? అలా అయితే, 2019 నుండి ఆంధ్రప్రదేశ్లో డి.పి.ఐ.ఐ.టి అమలు చేస్తున్న పథకాలు /కార్యక్రమాల వివరాలు, 2019 నుండి ఆంధ్రప్రదేశ్లో డి.పి.ఐ.ఐ.టి ద్వారా వివిధ పథకాల కింద మంజూరు చేయబడిన, విడుదల చేయబడిన మరియు వినియోగించబడిన నిధుల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి శ్రీ సోంప్రకాష్ సమాధానం తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 3 పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు అవుతున్నట్లు వివరించారు. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ , వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ , మరియు హైదరాబాద్- బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా పరిశ్రమల ఏర్పాటును కేంద్రం ప్రోత్సహిస్తోందని సమాధానమిచ్చారు. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, 2019 నుంచి ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం రూ. 533.86 కోట్లను కేంద్రం విడుదల చేసిందన్నారు.

# వాకాడు లో ఆకలి కేకలు,తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన తుఫాన్ బాధితులు

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడులో బియ్యం, పరిహారం అందలేదని తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం తుఫాన్ బాధితులు ముట్టడించారు.వాకాడు, దుగరాజపట్టణం గ్రామ పంచాయతీలకుచెందిన బాధితులు కార్యాలయానికి తాళాలు వేసి అధికారులును లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు.తహసీల్దార్ నరసింహారావు తో బాధితులు వాగ్వాదానికి దిగారు.. దీంతో వాకాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.యం పి డి వో కార్యాలయం లోకి యం పి డి వోని సైతం లోపల కు వెళ్ళనీయలేదు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాధితులను అదుపు చేశారు.మా ప్రాంతంలో సాక్షాత్తు సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటించి నష్టపరిహారం అందజేయాలని చెప్పినా కూడా అధికారులు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు.పెద్ద ఎత్తునఅక్కడకు చేరుకున్న బాధితులు రెవిన్యూ అధికారులు కు వ్యతిరేకంగా బాధితులు నినాదాలు చేశారు.మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని చెప్పి ప్రభుత్వం సహాయం చేస్తుందని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని మత్స్యకారులు వాపోయారు. తుఫాను కారణంగా వేటకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నామని పరిహారం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితులు ఆరోపించారు.బాధితులకు



వాకాడు మండల బి జె పి అధ్యక్షులు వల్లీ ప్రసాద్ సంఘీభావం తెలిపారు.దీంతో తహసీల్దార్ నరసింహారావు రెండవ విడతలో మిగిలిన వారికి వస్తాయని చెప్పగా బాధితులు ఆందోళనవిరమించక పోవడం తో ఆర్ డి వో ని పోన్ లో సంప్రదించగా తుఫాన్, వరద తాకిడి ప్రాంతాలలో సోమవారం వచ్చి పరిశీలించి బాధితులు కు న్యాయం చేస్తామని ఆర్ డి వో హామీ ఇవ్వదంతో బాధితులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

# దోమల కేంద్రంగా గూడూరు.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** 2019లో జగన్మోహన్ రెడ్డి గెలిచిన తర్వాత శాసనసభ్యులు కొంతమంది గూడూరు పెద్దలు కలిసి సహాయ సహకారాలతో గూడూరు ఏ వన్ మున్సిపాలిటీగా మార్చడం జరిగింది. ఏ వన్ మున్సిపాలిటీ అయిన తరువాత పారిశుద్ధం అనేది అక్కడ ఎక్కడో కొంచెంగా లోపం అనేది ఉండేది.ఇప్పుడు పరిస్థితి ఎక్కడ చూసినా పారిశుధ్యం లోపం మరీ విపరీతమైపోయి. చెత్తను తలదన్నేలా తలపిస్తున్న రోడ్లు. అసలు ఈ పరిస్థితి రావడానికి కారణం ఏంటి అసలు ఎక్కడ పొరపాటు జరుగుతుంది. ఈ పారిశుద్ధ లోపం ఎక్కడ వ్యాపించింది. ఏ పురవీధుల్లో చూసిన చెత్తలు గుట్టలు గుట్టలుగా మారి రోడ్లు కనిపించిన దుస్థితి.ఎప్పటికీ పురవీధులు బాగుపడతాయో తెలియని పరిస్థితి .వాడికి ఒకరి చొప్పున పారిశుద్ధ సిబ్బందిని ఇవ్వడం జరిగింది ..కానీ పారిశుద్ధ సిబ్బంది ఎక్కడికి పోతున్నారు. ఏం చేస్తున్నారు? అసలు పట్టించుకుంటున్నారా. లేరా అధికారి పారిశుద్ధ సిబ్బందిని పట్టించుకుంటున్నాడా లేదా ఏం చేస్తున్నాడు.%ఖ% నిద్రపోతున్నాడా లేకపోతే ఎందుకులే అని వదిలేస్తున్నాడా.. ఎక్కడ చూసినా చెత్తతో నిండిపోయి దుర్వాసనతో భరించలేక ప్రజలు అష్ట కష్టాలు పడుతుంటే పట్టినట్టు అధికారి ఎందుకు చోద్యం చూస్తున్నారు. ఒక సంవత్సరం నుండి నాలుగు ఆటోలు రెండు ట్రాక్టర్లు ఒక రెండు రోబోలు రిపేర్ లో ఉంటే వాటిని ఇప్పటికీ రిపేరు చేయించిన పరిస్థితి. కార్మికులు పనిచేయాలంటే వాహనాలు సరిగ్గా పనిచెయ్యాలి .వాహనాల సెల్ఫులు సరిగా పని చెయ్యకపోవడంతో వాటిని నెట్టుకొని స్టార్ట్ చేయాల్సిన పరిస్థితి. పొద్దున స్టార్ట్ చేసిన వాహనాలు సాయంత్రం వరకు ఆన్లోనే పెట్టుకోవలసి వస్తుంది ..మునుపున అధికారి తోట సాయినాథ్ ఉన్నప్పుడు ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చాడు. పారిశుద్ధ్యం ఎప్పుడు బాగుండేటట్టు చూసుకునేవాడు అంతే కాకుండా పంపలేరు దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ తోట సాయినాథ్ ఉన్న సమయంలో చాలా బాగా ఉండేది .ఇప్పుడు దుర్వాసనతో చెత్తతో నిండిపోయి అటు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. తిరుపతి చెన్నై వైపు వెళ్లే గేట్లు వద్ద రోటరీ సర్గదాము తోట సాయినాథ్ ఉన్నా సమయంలో సుందరవనంగా తీర్చిదిద్దారు.



ప్రశాంతంగా వెళ్లి కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చేవాళ్ళు. ఇప్పుడు అటు పక్కకు వెళ్లలేక అద్వానంగా మారి కార్యక్రమాలకు చేసుకోవడానికి వచ్చిన వాళ్ళు ఇబ్బందులు గురవుతూ వస్తున్నారు. టిడ్కో ఇళ్లకు నీటి వసతి తక్కువగా ఉంటే టిడ్కో గృహాల నీటికీ ఇబ్బందులు పడుతున్నారని రెండు రోజులకు ఒకసారి నీళ్ల ట్యాంకులను పంపించేవాళ్లు. ఇప్పుడు పది రోజులైనా గాని నీళ్ల ట్యాంకర్లు వెళ్లని దుస్థితి ఎక్కడ ఎలాంటి అవసరాలు ఉన్న వెంటనే తానై ముందు ఉంది తీసుకు వెళ్లేవాడు ఇప్పుడు ఈ అధికారి ఏమీ పట్టీ పట్టనట్టు చోద్యం చూస్తూ ఈ ఈ చెవిలో విని ఆ చెవిలో వదిలేస్తూ ఉండడం ఎంతవరకు సమంజసం గూడూరులో ఒకటవ పట్టణ వీధులలో కొన్ని చోట్ల దోమల ముందు కొట్టడం జరిగింది . రెండవ పట్టణం నందు దోమల మందు కొట్టని పరిస్థితి గూడూరు ప్రజలు రోగాల బారిన పడి హాస్పిటల్ పాలు కావాల్సి వస్తుంది ఇప్పటికైనా సంబంధించిన అధికారి కళ్ళు తెరిచి గూడూరు ప్రజల ఆరోగ్యాలను కాపాడి . అంతేకాకుండా గూడూరు ఆర్డీవో మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ కాబట్టి ఆయన కూడా దీనిమీద చొరవ తీసుకొని ప్రజలకు చెత్త నుండి మరియు దోమల నుండి విముక్తి పరచవలసిందిగా అవసరం ఎంతైనా ఉంది. .

## డీకే డబ్ల్యూ కాలేజీలో ఘనంగా సర్దార్, అమరజీవి వర్ధంతి వేడుకలు.




**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కళాశాలలో ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతూ పటేల్ దేశానికి తొలి హోమంత్రి గా, ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అని తెలిపారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు దోహదపడే విధంగా ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా పొట్టి శ్రీరాములు భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 56 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసి మనకు ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ మహనీయుల ఆదర్శాలను నెరవేర్చాలని, వారి అడుగుజాడల్లో వారి ఆశయాలను సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు కరుణకుమారి, భారతి, టీచింగ్, నాన్ టీచింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పై నేడు అవగాహన ర్యాలీ

### - ర్యాలీ ప్రారంభించనున్న జిల్లా జాయింట్ కలెక్టర్



**నెల్లూరు,మేజర్ న్యూస్** ఇంధన పొదుపు వారోత్సవాలు జిల్లాలో విజయవంతం గా జరుగుతున్నాయి అని ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ వి.విజయన్ తెలిపారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.శుక్రవారం విద్యుత్ శాఖ ఉద్యోగులతో విద్యుత్ భవన్ నుండి కస్తూరిబ్బా కళాపరిషత్ వరకు మధ్యాహ్నం 4.00 గంటలకు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ ఈ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.ఈ ర్యాలీ లో సంస్థ అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.